


నేడు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలను ఈనెల 16వ తేదీన నిర్వహించనున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం పది గంటలకు డే అండ్ నైట్ కూడలి వద్ద గల లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించనున్నట్లు పేర్కొన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని రాష్ట్ర పండగగా ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు.



పేదరిక నిర్మూలనే లక్ష్యం

- జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి
- స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో సూపర్ సిక్స్
- అభివృద్ధికి అందరి సహకారం అవసరం
- 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా సూపర్ సిక్స్ పథకాలు, పి-4 కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్ట్స్ కళాశాల మైదానంలో గురువారం నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన పెరేడ్‌లో సాయుధ దళాలు, పోలీసులు, ఎన్‌సిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ప్రభుత్వ శాఖల ప్రగతిని సూచించే శకటాలను తిలకించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలకు చెందిన చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం జిల్లా ప్రగతి కోసం చేపట్టనున్న కార్యక్రమాలు, లక్ష్యాలను వివరించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని చెప్పారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తిగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ఎన్‌టిఆర్ భరోసా, డిఎస్‌సి ద్వారా టీచర్ల నియామకాలు, దీపం-2, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, చేనేత ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేయగా, తాజాగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం చారిత్రాత్మకమన్నారు.



త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, పక్కన ఎస్‌పి మహేశ్వర రెడ్డి, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

రైతుల ఆదాయం రెట్టింపునకు కృషి

వ్యవసాయ రంగంలో రైతులకు పంట రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, కిసాన్ డ్రోన్లు, ఆధునిక యంత్ర పరికరాలను భారీ రాయితీతో అందజేస్తున్నా మని తెలిపారు. పశుసంవర్ధక రంగంలో పశు గ్రాసం, పశు బీమా, మొబైల్ వెటర్నరీ క్లినిక్స్, గోకులాల నిర్మాణం వంటి కార్యక్రమాలతో ఆదాయాన్ని పెంచుతున్నామని వివరించారు. ఉద్యాన, వాణిజ్య పంటల విస్తరణ, సూక్ష్మ నీటిపారుదల పథకాల ద్వారా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే లక్ష్యంతో కృషి చేస్తున్నామన్నారు. జలవనరుల శాఖ ద్వారా వంశధార, నాగావళి ప్రాజెక్టులు... చిన్న నీటిపారుదల పథకాలతో రూ.4.55 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగు

మత్స్యరంగంలో సముద్ర తీర మత్స్యకార గ్రామాల అభివృద్ధి, ఆర్టిఫిషియల్ రీఫ్స్, పడవలు, వలలు, సముద్రపు నాచు పెంపకం వంటి కార్యక్రమాలు చేపట్టి, మత్స్యకారుల జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తున్నామని తెలిపారు.

విద్య, వైద్యరంగాలు బలోపేతం

విద్యారంగంలో తల్లికి వందనం, మన బడి-మన భవిష్యత్, మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్, మెగా డిఎస్‌సి నియామకాలతో పాటు పాఠశాలలకు ఆధునిక మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. ఆరోగ్యరంగంలో ఎన్‌టిఆర్ వైద్యసేవ ట్రస్టు కింద ఆరోగ్యబీమా పరిమితిని రూ.25 లక్షలకు పెంచామన్నారు. 108, 104 అంబులెన్స్ సేవలు, డయాలసిస్ సెంటర్లు, ప్రసూతి సదుపాయాలను బలోపేతం చేస్తున్నామని వివరించారు.

విస్తృతంగా పథకాల అమలు

మహిళా సాధికారత, యువత ఉపాధి, వెనుకబడిన వర్గాల అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమం, గ్రామీణ, పట్టణ పేదరిక నిర్మూలన, పౌరసరఫరాలు, పారిశుధ్య కార్యక్రమాలు, స్వయం సహాయక సంఘాల బలోపేతం వంటి పథకాలను విస్తృతంగా అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

అందరి సహకారం అవసరం

జిల్లా 75 ఏళ్ల వజ్రోత్సవాలు, అరసవల్లి రథసప్తమి, కోటబొమ్మాళి జాతరలను రాష్ట్ర పండగలుగా గుర్తించి ఘనంగా నిర్వహించడం, పర్యాటక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా, స్వచ్ఛంద సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.



75 ఏళ్ల శ్రీకాకుళం జిల్లా వజ్రోత్సవ పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న అచ్చెన్నాయుడు

స్టాల్స్ పరిశీలన

ప్రాంగణంలో ప్రభుత్వ శాఖల ఆధ్వర్యాన ప్రజలకు అందిస్తున్న పథకాలు, జిల్లాలో ప్రాధాన్యతలకు అనుగుణంగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య, సమగ్ర శిక్ష, ఉద్యాన శాఖ, గిరిజన సహకార సంస్థ, అగ్నిమాపక, డిఆర్‌డిఎ, ఎపిఎంఐపి, ఐసిడిఎస్, వైద్యారోగ్యశాఖ, ఎస్‌సి కార్పొరేషన్, చేనేత జౌళి, అటవీ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్‌పి కె.వి మహేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, ఎన్.ఈశ్వరరావు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు సందర్శించారు.



ప్రథమ బహుమతి పొందిన విద్యాశాఖ శకటం

ఆకట్టుకున్న శకటాలు

పలు ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతిబింబిస్తూ పౌరసరఫరాల శాఖ, విద్యా, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి, జలవనరుల, వైద్యారోగ్యశాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం, శ్రీకాకుళం నగరపాలక సంస్థ, పోలీస్, అగ్నిమాపక శాఖలు శకటాలను రూపకల్పన చేసి ప్రదర్శించాయి. ఈ ప్రదర్శనలో విద్యాశాఖ శకటానికి మొదటి బహుమతి, వ్యవసాయ శాఖకు రెండో బహుమతి రాగా, మూడో బహుమతిని వైద్యారోగ్య, గ్రామీణ నీటి సరఫరా శాఖలు సంయుక్తంగా దక్కించుకున్నాయి.



ద్వితీయ బహుమతి పొందిన వ్యవసాయ శాఖ శకటం



అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆహూతులను అలరించాయి. పలు విద్యాసంస్థల విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించేలా జానపద గీతాలు, నృత్యాలు, నాటికల ప్రదర్శనలు ఇచ్చారు. నగరంలోని న్యూ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు ఆపరేషన్ సింధూర్‌పై ప్రదర్శించిన సమైక్య భారతం నృత్య ప్రదర్శన దేశభక్తి స్ఫూర్తిని రేకెత్తించింది. ఆర్.సిఎం లయోలా విద్యార్థులు ప్రదర్శించిన నమో నమో భారత్ ప్రదర్శన వీక్షకుల హృదయాలను కదిలించింది. శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన జయతు జయతు భారతం సుందర నృత్య నాటిక అలరించింది. ఐటిడిఎ పోస్టుమెట్రిక్ హాస్టల్ విద్యార్థులు థింసా నృత్యం ప్రదర్శించి ఆకట్టుకున్నారు. గార కెజిబివి విద్యార్థులు దేశం మనదే అనే సామూహిక నృత్యం ప్రదర్శించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యాన అరసవల్లి బాల సదనం విద్యార్థుల సృజనాత్మక ప్రదర్శన ఆకట్టుకుంది. సాంస్కృతిక కార్యక్రమాల్లో న్యూ సెంట్రల్ స్కూల్‌కి ప్రథమ, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ద్వితీయ, ఆర్‌సిఎం లయోలా, గార కెజిబివి విద్యార్థులు సంయుక్తంగా తృతీయ స్థానం దక్కించుకున్నారు.



ప్రథమ బహుమతి పొందిన న్యూసెంట్రల్ స్కూల్ విద్యార్థుల నృత్య ప్రదర్శన

జిల్లా కోర్టులో వైద్య శిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

శ్రీకాకుళం: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా జిల్లా కోర్టు భవనంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. కోర్టు ఆవరణలో సిబ్బంది, కక్షిదారులు, న్యాయవాదులు సులభంగా వైద్య సేవలు పొందేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మొదటో అదనపు జిల్లా జడ్జి పి.భాస్కరరావు, మూడో అదనపు జిల్లా జడ్జి సిహెచ్.వివేకానంద్ శ్రీనివాస్, నాలుగో అదన పు జిల్లా జడ్జి ఎస్.ఎం ఫణికుమార్, సీనియర్, జూని యర్ సివిల్ జడ్జిలు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అత్యుత్తమ సేవలు అందించిన పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు 169 మందికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రశంసాపత్రాలను అందజేశారు.



శ్రావణి, సిహెచ్.సుగుణ, సాయిప్రత్యూష, శ్రీధర్‌రాజా, .మధుప్రియ, శ్రీనివాసరావు, రమణమూర్తి, సాయికుమార్



ప్రశంసాపత్రం అందజేస్తున్న వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు



కె.మురళీధర్, కృష్ణమూర్తి, ఇందిరా ప్రియదర్శిని, శివకుమార్, రామారావు, రంజిత్‌కుమార్, రవికుమార్, టి.లక్ష్మణరావు, అన్నాజీ, నీలమ్మ

ఆర్.మీరుబాబు, సిహెచ్. విశ్వనాథం, ఎస్.గఫూర్, వి.నేతాజీ, బి.రమేష్‌బాబు, శ్రీనివాస్, అంజిత్‌కుమార్, పొల్లాయి లక్ష్మి, గిరీష్‌కుమార్, ధనలక్ష్మి

వి.వెంకటరమణ, .టి.కె హేమంత్, కె.లక్ష్మి, జి.లక్ష్మణరావు, ఎం.చిన్నంనాయుడు, జి.శ్రీనివాసరావు, కె.నాగేశ్వరరావు, పి.ఉమాపతి, ఎ.విశ్వనాథం, వై.రామారావు

ఎం.వెంకటేష్, ఎస్.సూర్యనారాయణ, ఎస్.ఉషాకిరణ్, ఐ.సత్యనారాయణ, నీలకంఠం, డి.గోపీనాథరావు, ఎన్.విజయ్‌కుమార్, మహ్మద్ బాషా, డి.గౌరీప్రసాద్, కె.శ్రీనివాసరావు

జి.సత్యనారాయణ, ఇ.లక్ష్మణరావు, పి.జగన్నాథం, ఎస్.కోదండరావు, ఎ.రామారావు, టి.చంద్రశేఖర్

మహిళా సంక్షేమానికి పెద్దపీట

'స్త్రీ శక్తి' ప్రారంభంలో మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం రూరల్

మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మహిళలకు మరో సంక్షేమ బహుమతిగా 'స్త్రీ శక్తి' ఉచిత బస్సు ప్రయాణ పథకమని తెలిపారు. మండలంలోని సింగుపురంలో స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాన్ని శుక్రవారం ప్రారంభించారు. సింగుపురం నుంచి శ్రీకాకుళం ఆర్‌టిసి కాంప్లెక్స్ వరకు బస్సులో మహిళలతో కలిసి ప్రయాణించారు. మహిళలతో ముచ్చటించిన మంత్రి, జీరో ఫేర్ టికెట్లు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, ఆర్‌టిసి జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రహ్మానంద రెడ్డి, ఆర్‌డిఒ సాయి ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

కవిటి : కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా హామీలన్నీ అమలు చేస్తోందని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. కవిటి బస్టాండ్‌లో స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు, టిడిపి మండల అధ్యక్షుడు పొందల కృష్ణారావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చినబాబు, ఎఎంసి చైర్మన్ మణిచంద్ర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం రూరల్: విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నుంచి సూర్య స్కూల్ వరకు మహిళలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఈశ్వరరావు, కూటమి నాయకులు చౌదరి అవినాష్, విశ్వక్సేన్, లంక శ్యామ్, పిషిని జగన్నాథం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



మహిళకు జీరో ఫేర్ టిక్కెట్ ఇస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

పలాస : స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో స్త్రీ శక్తి పథకాన్ని ఎమ్మెల్యే గౌతు శిరీష జెండా ఊపి ప్రారంభించారు. మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు. కార్యక్రమలో ఎపిటిపిసి చైర్మన్ వజ్జ బాబూరావు, ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, ఆర్‌టిసి అసిస్టెంట్ మేనేజర్ కరుణశ్రీ, అధికారులు, టిడిపి నాయకులు, ఆర్‌టిసి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేట : స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో స్త్రీ శక్తి పథకాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస : పట్టణంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాన్ని మాజీ ఎంపిపి కూన ప్రమీల జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మొదలవలస రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షులు శిమ్మ మాధవి, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు

వజ్రోత్సవాలకు వైభవోపేత ముగింపు

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

జిల్లా ఏర్పాటై 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన వజ్రోత్సవ వేడుకలు వైభవంగా ముగిశాయి. మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ వేడుకల్లో చివరి రోజు శుక్రవారం కోడి రామమూర్తి స్టేడియంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్థానిక కళాకారులు తమ ప్రతిభతో ప్రేక్షకులను అలరించారు. నృత్య గురువు నీరజా సుబ్రమణ్యం శిష్యులు అద్భుతమైన శాస్త్రీయ నృత్యాలతో కళ్లకు విందు చేశారు. అనంతరం రఘుపాత్రుని శ్రీకాంత్ నేతృత్వంలోని 75మంది సభ్యుల బృందం ప్రత్యేకంగా శ్రీకాకుళం జిల్లా సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే గీతాలను సమర్పించింది. అమెరికా, జపాన్ వేదికలను మెప్పించిన ఈ బృందం ప్రదర్శనకు ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో మార్మోగింది. అనంతరం అభినయ కోలాట బృందం సమర్పించిన కోలాటం పాటలు వేదికను మరింత ఉత్సాహభరితంగా మార్చాయి. ప్రముఖ గాయకుడు రామ్ మిరియాల తన గాత్ర మాధుర్యంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఆయన హిట్ సాంగ్స్ మెలోడీతో స్టేజ్‌పై ఎనర్జీ పండగ చేశారు. ప్రతి పాట ముగిసిన తర్వాత చప్పట్లతో మార్మోగింది. యూట్యూబ్‌లో రికార్డులు సృష్టించిన ఈ గాయకుడు, వజ్రోత్సవ స్టేజ్‌ను కూడా హిట్ షోగా మార్చేశాడు. స్టేడియం నిండా జెండాలు, దీపాలంకరణలు, ప్రత్యేకంగా నిలిచిన ఎగ్జిబిషన్, ఉత్సాహభరితంగా సాగింది. క్రీడలు, కళలు, సాహిత్యం, పరిపాలన, సేవా రంగం వంటి విభిన్న విభాగాల్లో ప్రతిభ కనబరిచి జిల్లా ఖ్యాతిని దేశ, విదేశాల్లో చాటిన 23 మంది ప్రముఖులను ఈ సందర్భంగా సత్కరించారు.



వెనుకబడిన ముద్రను చెరపాలి

వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా కోడి రామ్మూర్తి స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి మాట్లాడుతూ వచ్చే 25 ఏళ్లలో వెనుకబడిన జిల్లా అన్న ముద్రను తొలగించి, శ్రీకాకుళాన్ని ఉదయించే జిల్లాగా మలచాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ శ్రీకాకుళం వలసలు వెళ్లే జిల్లాగా కాకుండా, ఇతరులు వలస వచ్చే జిల్లాగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు జిల్లా వజ్రోత్సవాల ప్రత్యేక సంచికను అతిథులు అవిష్కరించారు. ఎగ్జిబిషన్ స్టాళ్లను సందర్శించారు. కార్యక్రమంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి, జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ పృథ్వీరాజ్, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, ఎన్.ఈశ్వరరావు, ఎం.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.


జెండా ఎగురవేస్తున్న అప్పారావు

'ప్రజాశక్తి' కార్యాలయంలో...

ఎచ్చెర్ల : మండలంలోని కుశాలపురం పంచాయతీ పరిధి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని ప్రజాశక్తి శ్రీకాకుళం ఎడిషన్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్రాంత డిప్యూటీ డిఇఒ కొత్తకోట అప్పారావు జాతీయ పతాకాన్ని ఎగురవేసి మాట్లాడారు. ఎడిటివి ఇన్‌ఛార్జి టి.బుజ్జిబాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో శ్రీకాకుళం ఎడిషన్ మేనేజర్ పి.కామినాయుడు, సమన్వయ కమిటీ సభ్యులు ఎ.సోమశేఖర్, జి.లక్ష్మణరావు, సిబ్బంది పాల్గొన్నారు.


రణస్థలం : జెండా ఎగురవేస్తున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్ కుమార్


శ్రీకాకుళం సిటీ : మాట్లాడుతున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్


కవిటి : జెండాను ఆవిష్కరిస్తున్న విప్ అశోక్


పలాస : పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే శిరీష


లావేరు : విన్యాసాలు చేస్తున్న విద్యార్థినులు


నరసన్నపేట : జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి


ఆమదాలవలస : జెండా ఎగురవేసిన రవికుమార్

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

దేశవ్యాప్తంగా నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లాలో వాడవాడలా ఉత్సాహంగా త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు.

ప్రజాశక్తి- శ్రీకాకుళం సిటీ

జిల్లా ప్రగతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని శుక్రవారం ఆవిష్కరించిన కలెక్టర్ బాదుర్లపేట మున్సిపల్ పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. వారికి చాక్లెట్లు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోయే గణతంత్ర దినోత్సవ వేడుకలను కొత్త కలెక్టరేట్ భవనంలో నిర్వహించాలనే లక్ష్యాన్ని పెట్టుకోవాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలాలను మనం అనుభవిస్తున్నాం, వారిచ్చిన స్ఫూర్తిని మార్గదర్శకంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. వీధి, గ్రామం, జిల్లా, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

శ్రీకాకుళం: నగరంలోని పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఉన్న క్రిస్టల్ ప్యాలెస్ భవనం వద్ద స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎస్-ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్, ప్రముఖ సామాజికవేత్త సూర శ్రీనివాసరావు జెండా ఆవిష్కరణ చేశారు.

మెడికవర్ ఆస్పత్రిలో

నగరంలోని మెడికవర్ ఆస్పత్రి వద్ద వైద్యులు, జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో డా.అనిరుధ్, డా.రంగనాథం, డా.శ్రీధర్, డా.సుధీర్, హెచ్ఆర్ దిలీప్, నర్సింగ్ సూపరిండెంట్ చంద్రకళ, మెడికవర్ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సైనికుల ఆధ్వర్యంలో

స్థానిక పెద్దరెల్లి వీధిలో మాజీ సైనికులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి ఎ.శైలజ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎక్స్‌సర్వీస్ మెన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పూర్ణచంద్రరావు కటకం, మాజీ సైనికులు, వీర నారీమణులు, సైనిక సంక్షేమ సిబ్బంది పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: స్థానిక శివాని గ్రూప్ ఆఫ్ కాలేజీ సముదాయంలో యాజమాన్య సభ్యులు వి.ఎం. ఎం. సాయినాథరెడ్డి, డాక్టర్ సనపల శ్రీనివాసరావు, జామి హరీష్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్. శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. రాజకిరణ్, డిప్లమో ప్రిన్సిపాల్ ఎస్విఎన్ సునీల్ కుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రణస్థలం: స్థానిక వైసిపి క్యాంపు కార్యాలయ ఆవరణ మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ జెండాను ఎగురవేశారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి పిన్నింటి రజని, ఎంపిపి ప్రతినిధి సాయికుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి టొంపల సీతా రాముడు, ఎంపిడిఒ ఎం.ఈశ్వరరావు, తహశీల్దార్ సనపల కిరణ్ కుమార్, ఎంఇఒ ఎ.త్రినాథరావు, డిప్యూటీ ఎంపిడిఒ ప్రకాశరావు, సిఐ ఎం.అవతారం, ఎస్ఐ ఎస్.చిరంజీవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బూర్జ: పెద్దపేట ఆర్ట్స్‌సంస్థ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాబార్డు డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ మేనేజర్ రమేష్ కృష్ణ, సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు, ఉద్యానవన పరిశోధన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్తలు నర్సింగరావు, టి.రాజశేఖర్, నూక అనూప్, సిఇఒ బి.శంకరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కర్నెన .జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో బెజ్జిపురపు రామారావు, ఎంపిడిఒ తిరుపతిరావు పాల్గొన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వై.వి.పద్మావతి పతాకాన్ని ఎగరవేశారు. అలాగే మండలంలో ఉన్న అన్ని పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

లావేరు: మండల వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్థానిక జెడ్‌పి పాఠశాల వద్ద ఎస్ఎంసి చైర్మన్ లంకలపల్లి రాంబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉప తహశీల్దార్ బి.శ్రీనువాసరావు, ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో ఎంపిపి లుట్ట అమ్మజమ్మ జెండాను ఎగుర వేశారు. తామడ మోడల్ స్కూల్ వద్ద, మురపాక కెజిబివి పాఠశాల వద్ద, కేశవరాయపురం ఎంపిపి పాఠశాలల వద్ద ఆయా ఎస్ఎంసి చైర్మన్లు జెండాను ఎగురు వేశారు. కెజిబివి పాఠశాల వద్ద విద్యార్థినిల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపిడిఒ పి.వెంకటరాజు, మాజీ ఎఎంసి చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, కెజిబివి ప్రిన్సిపాల్ బిసుధ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దానియెల్, మాజీ సర్పంచ్ ఎం.శంకరరావు, లంకలపల్లి శ్రీనువాసరావు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం రూరల్: స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎన్ఇఆర్ జెండా ఎగురావేశారు. బంటుపల్లి సచివాలయం, జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సర్పంచ్ నడుకుదిటి రజని జెండా ఎగురవేశారు. రణస్థలం మండల కేంద్రంలో జామియా మసీద్ వద్ద సలీమ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో మన్నె కృష్ణానందం, వరాహామూర్తి, వెలిచేటి సురేష్ కుమార్, గురాల రఘనాథ్, జి.త్రినాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొందూరు: మండలంలోని పలు ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి బి.జ్యోత్స్న జెండాను ఎగరువేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి కిల్లి ఉషారాణి, రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటేష్ రామానుజులు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వి.సత్య నారాయణ, లోలుగు కస్తూరిభా పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎస్.లలితకుమారి, వావిపల్లిపేట వద్ద ఎపి మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ హెచ్. ప్రభాకర్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు.

ఆమదాలవలస: పట్టణంలోని వైసిపి కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పురపాలక సంఘ కార్యాలయంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, మండల పరిషత్ కార్యాలయంలో జెడ్‌పిటిసి బెండి గోవిందరావు, మెట్టెక్కి, వలస హడ్కో కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్ నాగళ్ళ మురళీధర్ యాదవ్, మోణింగి వారి వీధి సచివాలయం వద్ద డాక్టర్ ఎన్‌టిఆర్ విశ్వవిద్యాలయం డైరెక్టర్ వైద్య విధాన పరిషత్ మండల సభ్యులు డాక్టర్ చాపర సుధాకర్, మాజీ బాలల హక్కుల కమిషన్ మెంబర్ పివివి ప్రసాద్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో కార్యదర్శి సాగర్ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు పొడుగు శ్రీనివాసరావు, బూర్జ వైసిపి మండల అధ్యక్షులు ఖండాపు గోవిందరావు, కొప్పల ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: మండలం, కిష్టప్పపేట పంచాయతీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గొండు శంకర్ జెండాను ఎగురవేశారు. కిష్టప్పపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిడిపి మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ బొడ్డేపల్లి శైలజ, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ గణపతిరావు, జెమ్స్ మెడికల్ కాలేజీలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వి.ఆర్ అభినయ్ జెండా ఎగురవేశారు.

కవిటి : మండలంలోని ప్రగడపుట్టుగ ప్రాథమిక పాఠశాల, బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రభుత్వ విప్ బెందాళం అశోక్, కవిటి కళ్యాణి ఆంగ్ల పాఠశాల వద్ద జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోల్ల రాజేష్, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ మురళీమోహన్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి కడియాల పద్మ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ రవివర్మ, కవిటి సచివాలయం వద్ద సర్పంచ్ పూడి లక్ష్మణరావులు జెండా వందనం చేశారు.

ఆకట్టుకున్న జాతీయ జెండా

కవిటి ఎస్‌విజె విద్యాసంస్థల ఆధ్వర్యాన రూపొందించిన 130 అడుగుల జాతీయ జెండా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు 130 అడుగుల జాతీయ జెండా పట్టుకుని బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ బివివి ప్రసాదరావు, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

నరసన్నపేట: తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, తహశీల్దార్ సత్యనారాయణ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి ఆరంగి మురళి, జెడ్‌పిటిసి చింత అన్నపూర్ణ, ఎంపిడిఒ వెంకటేశ్వర ప్రసాద్, పోలీస్‌స్టేషన్ వద్ద సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ దుర్గాప్రసాద్, విజ్ఞాన భారతి పాఠశాలలో నానాజీ, విజ్ఞాన విద్యా నికేతన్ పాఠశాలలో డైరెక్టర్ రవి, రామకృష్ణ, భారతీయ విద్యా కేంద్రం వద్ద కోరాడ చంద్రభూషణం గుప్త, కోర్టు ఆవరణలో స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి మారుపు విజయకుమార్ జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే వైసిపి కార్యాలయంలో పోలాకి జెడ్‌పిటిసి ధర్మాన కృష్ణచైతన్య జెండాను ఎగురవేశారు.

టెక్కలి : సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆర్‌డిఒ ఎం.కృష్ణమూర్తి, కోర్టు ఆవరణలో సివిల్ జడ్జి నిర్మల, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ప్రసాద్, బిఎస్‌జెఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ కోత మురళీధర్, బొప్పాయిపురం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మోహన్‌రెడ్డి, నర్సింగ్‌పల్లి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ జైమోహన్, పరశురాంపురం పంచాయతీ కార్యాలయం వద్ద కామేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. టిడిపి కార్యాలయం వద్ద టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఇన్‌ఛార్జి కణితి కిరణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద డాక్టర్ కిల్లి కృపారాణి, పేడాడ విద్యాసంస్థల కార్యాలయం వద్ద చైర్మన్ పేడాడ పరమేశ్వరరావు పతాకాన్ని ఆవిష్కరించారు.

టెక్కలి రూరల్ : ఆదిత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళాశాల వద్ద చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు, కార్యదర్శి ఎల్.ఎల్.నాయుడు, డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ టి.నాగేషు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి అట్లా సరోజమ్మ, టెక్కలి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గొండెలి సుజాత, వైసిపి కార్యాలయం వద్ద టెక్కలి నియోజకవర్గం సమన్వయకర్త పేరాడ తిలక్, డిఎస్‌పి కార్యాలయం వద్ద డిఎస్‌పి లక్ష్మణరావు, పోలీస్‌స్టేషన్ వద్ద సిఐ అంబటి విజయకుమార్, విద్యుత్‌శాఖ కార్యాలయం వద్ద ఇఇ ఇ.నర్సింహకుమార్, డివిజనల్ పశుసంవర్ధక శాఖ కార్యాలయం వద్ద పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ సిహెచ్.నరసింహులు, ఎక్సైజ్ కార్యాలయం వద్ద మీరా సాహెబ్‌లో మువ్వెన్నల జెండాను ఎగురవేశారు.

పోలాకి : మండలం మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల ప్రత్యేక ఆహ్వానితులు ముద్దాడ రఘుపతి నాయుడు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార పి.శ్రీనివాసరావు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ జి.రంజిత్, విశ్వశాంతి స్కూల్ వద్ద, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మజ్జి రమణమ్మలు జెండాలను ఎగురవేశారు.

పలాస : తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గౌతు శిరీష, ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఆర్‌డిఒ జి.వెంకటేష్, ఎపి ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు గురిటి సూర్యనారాయణ డొక్కరి శంకర్, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి ఉంగ ప్రవీణ, ఎంపిడిఒ వసంతకుమార్, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి, ఎంఇఒ సిహెచ్.శ్రీనివాసరావు, మదర్ థెరీసా పాఠశాల వద్ద ఎమ్మెల్యే గౌతు శిరీష, కరస్పాండెంట్ వజ్జ గంగా భవాని, చైర్మన్ వజ్జ బాబూరావు, కోర్టులో జడ్జి యు.మాధురి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

కొత్తూరు: తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ కె.బాలకృష్ణ, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి సవర సావిత్రి, ఎంపిడిఒ నీజర, కోర్టు ఆవరణలో జడ్జి కందికట్ల రాణి, పిఎసిఎస్ కార్యాలయం వద్ద మాతల గాంధీ, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద విద్యా కమిటీ చైర్మన్ కె.కళావతి, స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద పడాల కృష్ణవేణి, కర్లెమ్మ సచివాలయం వద్ద లోతుగెడ్డ భగవాన్‌దాస్ నాయుడులు జెండాలను ఎగురవేశారు.

నందిగాం : మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి ఎన్.శ్రీరామ్మూర్తి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ పి.సోమేశ్వరరావు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు హేమలత, అంబేద్కర్ గురుకుల పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ కె.మంజుల, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ జె రమణమ్మలు జాతీయ జెండాను ఎగురవేశారు.

ఇచ్ఛాపురం : మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణ, జ్ఞానభారతి విద్యాసంస్థల వద్ద జూనియర్ సివిల్ జడ్జి పరేష్ కుమార్, మున్సిపల్ కార్యాలయం వ్ద చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి బోర పుష్ప, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, కొలిగాం జెడ్‌పి పాఠశాల వద్ద విద్యా కమిటీ చైర్మన్ శ్రీకాంత్ మహంతి, స్వర్ణభారతి వద్ద చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, శాంతి నికేతన విద్యా సంస్థల వద్ద చైర్మన్ కృష్ణమూర్తిరెడ్డి, స్టేట్ బ్యాంకు వద్ద చీఫ్ మేనేజర్ నీలకంఠ సాహు, జనసేన పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు జాతీయ పతాకం ఆవిష్కరించారు.

మెళియాపుట్టి : తహశీల్దార్ కార్యాలయం వద్ద బడే పాపారావు, మండల పరిషత్ కార్యాలయం ఎంపిపి రాణా ఈశ్వరమ్మ,


రణస్థలం రూరల్: జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే


పొందూరు : జెండా ఎగురవేస్తున్న జడ్జి జ్యోత్స్న

పిఎసిఎస్ కార్యాలయం వద్ద అధ్యక్షులు సలాన మోహనరావు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ పి.రమేష్‌బాబు, ఎంఆర్‌సి వద్ద ఎంఇఒలు ఎస్.దేవేంద్రరావు, ఎం.పద్మనాభరావు పతాకావిష్కరణ చేశారు.

వజ్రపుకొత్తూరు : మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి ఉప్పరవల్లి నీలవేణి, ఎంపిడిఒ రమేష్‌నాయుడు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సీతారామయ్య, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ బి.నిహార్, ఎంఆర్‌సి వద్ద ఎంఇఒ వెంకటరమన, విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ఎఇ జి.వి.రమణ, గోవిందపురం సర్పంచ్ పాలిన రమ్య, అమలపాడు సర్పంచ్ దున్న రత్నం బాల రాజు, పెద్దమురహరిపురం సర్పంచ్ గోరకల వసంతరావులు జెండాలను ఎగురవేశారు.

సోంపేట : తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ అప్పలస్వామి, పోలీస్‌స్టేషన్ వద్ద సిఐ మంగరాజులు జాతీయ జెండాలను ఎగురవేశారు. యూత్ ఆధ్వర్యాన పట్టణంలో 531అడుగుల జాతీయ జెండాతో తిరంగా యాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రదీప్, సునీల్, జోగారావు, సాయిరాం, మద్దు కుమార్, బొమ్మిడి తేజ, గణపతి పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : మండలంలో పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి మెరుగు రాజేశ్వరి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ హేమసుందర్, సంతబొమ్మాళి, నౌపడ పోలీస్‌స్టేషన్ల వద్ద సింహాచలం, నారాయణస్వామి, నౌపడ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ భీమేశ్వరరావు, మెరైన్ సిఐ రాము, నౌపడ టిడిపి కార్యాలయం వద్ద నాయకులు సుగ్గు శాంతి స్వరూప రెడ్డి జెండా ఎగరవేశారు. అలాగే బోరుభద్ర జెడ్‌పి స్కూల్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పదిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మణి పాత్రుని నరసింహమూర్తి జ్ఞాపకార్థంగా నగదు అందజేశారు.

కోటబొమ్మాళి : మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి రోణంకి ఉమామహేశ్వరరావు, మేజరు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కాళ్ల సంజీవరావు, కోర్టు అవరణలో జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వాణి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ సత్యన్నారాయణ, టిడిపి కార్యాలయం వద్ద టిడిపి మండల అధ్యక్షులు బోయిన రమేష్, శారద గోవిందరాజులు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో జెండాలను ఆవిష్కరించారు. స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి రఘుప్రాతుని వసంతకుమార్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.


మాట్లాడుతున్న మహాలక్ష్మి

కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలి

ప్రజాశక్తి- పొందూరు

పాఠశాల పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం, ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఎపి పాఠశాల, కళాశాలల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు అల్లు మహాలక్ష్మి, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ అమ్మన్నాయుడు డిమాండ్ చేశారు. ఎపి పాఠశాల, కళాశాలల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సమావేశం శుక్రవారం స్థానిక నెహ్రూపార్కు వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కూల్ శానిటేషన్ కార్మికులను కార్మికులుగా గుర్తించి, కనీస వేతనం రూ.15 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్లౌజులు, మాస్కులు ఇవ్వాలని, సరిపడా పనిముట్లు అందించాలని కోరారు. శానిటేషన్ కార్మికులకు నెలవారీ జీతాలు సకాలంలో అందడం లేదని, ప్రతి నెల 5లోపు వేతనం చెల్లించాలని కోరారు. వేసవి సెలవుల్లో సగం వేతనం కాకుండా పూర్తి వేతనం ఇవ్వాలని కోరారు. సమావేశంలో యూనియన్ మండల అధ్యక్షులు ఎన్.పద్మ, ప్రధాన కార్యదర్శి కె.పార్వతి, కమిటీసభ్యులు బి.రాజు, ఆర్.కోటమ్మ, ఎల్.లక్ష్మి, వై.కృష్ణవేణి, ఎం.పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతిలో హెర్నియా శస్త్రచికిత్స

ప్రజాశక్తి- శ్రీకాకుళం

స్థానిక మెడికవర్ ఆస్పత్రిలో ఆధునిక ఇ-టెప్ లాపరోస్కోపిక్ పద్ధతిలో ఇంగ్వైనల్ హెర్నియా శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్రచికిత్సను డా.మనోజ్ కుమార్ డా.శ్యామ్ ప్రసాద్ వంశీ నిపుణుల బృందంతో కలిసి చేశారు. ఈ సందర్భంగా డా.మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఈ పద్ధతిలో చిన్న కోతతో, రోగికి తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం, త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందన్నారు. రోగి మరుసటి రోజు నుంచే సాధారణ పనులు చేయగలడన్నారు. ప్రజలకు ఈ ఆధునిక సర్జరీ పద్ధతి ఇప్పుడు స్థానికంగానే అందుబాటులో ఉందని తెలిపారు. డా.శ్యామ్ ప్రసాద్ వంశీ మాట్లాడుతూ ఇ-టెప్ పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండేదని, ఇప్పుడు శ్రీకాకుళం ప్రజలకు కూడా ఈ సాంకేతికత అందుబాటులోకి రావడం వలన రోగులు దూరప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే అత్యాధునిక చికిత్స పొందుతారన్నారు. మెడికోవర్ ఆస్పత్రి ప్రతినిధులు మాట్లాడుతూ ఇకపై ఇలాంటి ఆధునిక శస్త్రచికిత్సలు, నూతన వైద్యసాంకేతికతలు శ్రీకాకుళంలోనే అందుబాటులో ఉండేలా కృషి చేస్తామన్నారు.


మాట్లాడుతున్న వైద్యులు మనోజ్‌కుమార్

చదువుతోనే భవిష్యత్

ప్రజాశక్తి- పలాస

భవిష్యత్‌లో విద్య మార్గదర్శకంగా నిలుస్తుందని, ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువు అవసరమని పలాస లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, విశ్రాంత లెక్చరర్ హనుమంతు ఎండుదొర అన్నారు. కాశీబుగ్గ యుసి మాస్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన నిర్వహించిన ప్రతిభ పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం షీల్డ్, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే పోటీ పరీక్షల్లో పాల్గొని తమ సత్తా చాటాలన్నారు. మేధాశక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో తమ్మినేని


ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎండుదొర

మాధవరావు, నెమలపురి రామారావు, సుడియా సత్యనారాయణ, నాగేశ్వరరావు, యుసి మాస్ కంప్యూటర్ కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ లాభాల రమేష్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ సిబ్బందికి ప్రశంసాపత్రాలు


పురస్కారాన్ని అందుకుంటున్న సిఐ రమణ

సోంపేట: 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నాటు సారా నిర్మూలనకు ప్రభుత్వం తల పెట్టిన నవోదయం 2.0 లక్ష్యాల సాధనకు అనుగుణంగా పని చేస్తున్న సోంపేట ఎక్సైజ్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.వి.రమణ, కానిస్టేబుల్ వితలేశ్వరరావు, మార్కా రావులకు శుక్రవారం ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎక్సైజ్ సిఐ రమణకు విజయవాడలో రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారం అందుకున్నారు. సోంపేట ఎక్సైజ్ కానిస్టేబుల్ మార్కారావుకు మంత్రి అచ్చెన్నాయుడు చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ప్రతిభ పురస్కారాలు అందుకున్న వారికి స్థానిక సిబ్బంది, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలియజేశారు.

బస్ షెల్టర్ ప్రారంభం


బస్సు షెల్టర్‌ను ప్రారంభిస్తున్న సత్యనారాయణ

ఎచ్చెర్ల: మండలంలోని లింగాలపేటలో ప్రయాణికులు ఎండకు, వానకు అవస్థలు పడుతున్న నేపథ్యంలో ఎస్ఎం పురం ఎంపిటిసి - 2 కూన ఈశ్వరమ్మ, ఎంపిటిసి ప్రతినిధి కూన అప్పల నాయుడు ప్రజల సమస్యలను, అవస్థలను గుర్తించారు. తమ పరిధిలో బస్టాప్ నిర్మించాలని సొంత నిధులు రూ.40 వేలు వ్యయం చేసి బస్సు షెల్టర్‌ను నిర్మించారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఈ షెల్టర్‌ను గాయత్రి కళాశాల ప్రిన్సిపాల్ కె.వి.వి సత్యనారాయణ ప్రారంభించారు. కింతలి ఈశ్వరరావు, కూన ఈశ్వరమ్మ, కూన అప్పలనాయుడు, సుర ధర్మారావు, సూర్యనారాయణ, కె.పుండరీ పాల్గొన్నారు.

ప్రజా సేవకులు వెంకటేశ్వరశర్మ

ప్రజాశక్తి- కవిటి

నిస్వార్థ ప్రజా సేవకునికి నిలువెత్తు రూపం బెందాళం వెంకటేశ్వర శర్మ అని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే బెందాళం వెంకటేశ్వర శర్మ శతజయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని బొరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆయన విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అప్పట్లో ఎంతో దూర దృష్టితో చదువు విలువ తెలుసుకొని విలువైన తన సుమారు 4 ఎకరాల స్థలాన్ని ఉచితంగా ప్రభుత్వ పాఠశాలకు కేటాయించి కొన్ని వేలమంది చదువుకు ఆశ్రయం కల్పించారని కొనియాడారు. సాగునీటి విలువ తెలిసిన వ్యక్తిగా అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి సహకారంతో ఆ రోజుల్లోనే ఒడిశాతో అంతర్రాష్ట్ర నదీ జలాల ఒప్పందం చేసుకుని ఒడిశా నుంచి వచ్చే బాహుదా నదీ జలాల్లో 1.5 టిఎంసిల నీటిని నియోజకవర్గ ప్రజలు ఉపయోగించుకునేలా ఒప్పందం చేసుకున్నారని గుర్తు చేసుకున్నారు. జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోల్ల రాజేష్ మాట్లాడుతూ గ్రామంలోని కాళీమాత ఆలయానికి తన సొంత భూమి ఉచితంగా ఇవ్వడమే కాకుండా నియోజకవర్గ ప్రజలకు తాగునీటి పథకం ఏర్పాటు, భూమి శిస్తు రద్దు, కొబ్బరిపై పన్ను రద్దు, గొనామారి గెడ్డ రూపకల్పన, కవిటిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటులో వెంకటేశ్వర శర్మ కీలక పాత్ర పోషించారని అన్నారు. ఎంపిపి ప్రతినిధి కడియాల ప్రకాష్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చినబాబు, ఇచ్ఛా పురం మార్కెట్ కమిటీ చైర్మన్ బి.మణిచంద్ర ప్రకాష్, పిఎసిఎస్ అధ్యక్షుడు ఎర్ర బాసుదేవ్ ప్రధాన్, వైస్ ఎంపిపి పూడి నేతాజీ, సర్పంచ్ బెందాలం శ్రీరామ్ ప్రసాద్, ఎంఇఒలు ధనంజయ మజ్జి, సనపల రామకృష్ణ పాల్గొన్నారు.



విగ్రహానికి పూలమాల వేస్తున్న విప్ అశోక్

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి- పలాస


దుర్యోధన మృతదేహం

మండలంలోని టెక్కలి పట్నం సమీపంలో గురువారం రాత్రి సంభవించిన రోడ్డు ప్రమాదంలో నందిగాం మండలం జాడ్యాడకు చెందిన కంబకాయల దుర్యోధన (75) మృతి చెందారు. కాశీబుగ్గ పోలీసులు కథనం మేరకు... నందిగామ మండలం జడ్యాడకు కంబకాయల దుర్యోధన టెక్కలి పట్నం బజార్‌లో కూరగాయలు కొనుగోలు చేశారు. తిరిగి ఇంటికి వెళ్తుండగా అతి వేగంతో వస్తున్న ద్విచక్ర వాహనం వెనుక నుంచి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని పలాస ప్రభుతాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృత్యువాత పడ్డాడు. కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.


ప్రమాదానికి గురైన ఆటో

విద్యార్థులకు తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి- పొందూరు

పరిమితికి మించి ఎక్కించుకుని ప్రయాణిస్తున్న ఆటో బోల్తాపడిన ఘటనలో విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. పట్టణంలోని మానసవేణి హైస్కూల్‌లో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అధిక సంఖ్యలో పాఠశాలకు చెందిన విద్యార్థులను ఎక్కించుకుని వెళ్తున్న ఆటో శుక్రవారం ఉదయం బోల్తా పడింది. చిలకపాలెం - రాజాం రహదారి నుంచి పాత స్టేట్‌బ్యాంకు వద్ద అఫీషియల్ కాలనీకి వెళ్లే దారిలో ఆటో వెనుకవైపున ఎక్కువమంది విద్యార్థులు కూర్చోవడంతో ఒక్కసారిగా ముందు భాగం పైకిలేచి విద్యార్థులు రహదారిపై పడిపోయారు. సుమారు 20 మందికిపైగా విద్యార్థులను ఆటోలో ఎక్కించడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. నిత్యం ఇదే విధంగా పాఠశాలకు వెళ్లే ఆటోలు పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించుకుని ప్రయాణిస్తున్నాయంటూ పలువురు పేర్కొంటున్నారు. ఆటో డ్రైవర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో



పాటు పాఠశాల యాజమాన్యం కూడా ఇటువంటి వాటిని పట్టించుకోకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పాఠశాల యాజమాన్యం విద్యార్థులను తీసుకువస్తున్న ఆటోలపై దృష్టి సారించి, ఎక్కువ మంది విద్యార్థులను ఎక్కిస్తున్న ఆటో డ్రైవర్లును హెచ్చరించాలని తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.


వివరాలను వెల్లడిస్తున్న సిఐ సూర్యనారాయణ

గంజాయితో ఐదుగురు అరెస్టు

సిఐ సూర్యనారాయణ

ప్రజాశక్తి- పలాస

వేర్వేరు కేసులకు సంబంధించి 20 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని ఒడిశా రాష్ట్రానికి చెందిన ఐదుగురిని అరెస్టు చేసినట్లు కాశీబుగ్గ సిఐ పి.సూర్యనారాయణ తెలిపారు. కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఒడిశా రాష్ట్రం రాజుకాకు చెందిన అనిస్ పట్నాయక్, మోహిత్ బారా, రబిత్ బిర్లాలు ఒకే ప్రాంతానికి చెందినవారని తెలిపారు. వీరు కర్నాటకకు చెందిన శ్యామాల్తో కలిసి గంజాయి వ్యాపారాన్ని ప్రారంభించారని అన్నారు. కిలోకు రూ.8వేలు చొప్పున ఒడిశా వాసులు ఇస్తుండడంతో నిత్యం ఇదే వ్యాపారంగా చేసుకొని బతుకుతున్నారని చెప్పారు. ఈ క్రమంలో గురువారం రాత్రి పలాస రైల్వేస్టేషన్ వద్ద పది కిలోల గంజాయితో రైలు ఎక్కేందుకు సిద్ధంగా ఉండడంతో కాశీబుగ్గ ఎస్ఐ నర్సింహమూర్తి తన పోలీసు సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. వారిని పట్టుకుని అరెస్టు చేశామన్నారు. అదేవిధంగ గజపతి జిల్లా చెందిన సురుసింగ్, సమిత్ అభిహాయు సంతల్లో పండ్లు కొనగోలు చేసుకొని ఇతర ప్రాంతాలకు అమ్ముతుండగా, ఇద్దరూ పరిచయమయ్యారని అన్నారు.

ఈ వ్యాసం కాకుండా గంజాయి రవాణా చేస్తే అధిక డబ్బులు సంపాదించవ్వని భావించి ఆ వ్యాపారాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. పలాస రైల్వే స్టేషన్ వద్ద బ్రోకర్లకు గంజాయిని అప్పగిస్తే కిలోకు రూ.వెయ్యి ఇస్తారని సురుసింగ్ క్కు అభిహాయ్ బాధ్యత అప్పగించారని అన్నారు. ఈ క్రమంలో ఢిల్లీలో ఉండే బ్రోకర్ సలాత్వానికి పది కిలోల గంజాయిని అప్పగించడానికి బైక్ రైల్వేస్టేషన్‌కు వస్తుండగా పట్టారపి తెలిపారు. నిందితులను అరెస్టు చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నామని అన్నారు. గంజాయి పట్టుకున్న ఎస్ఐ నర్సింహమూర్తి, సిబ్బందిని అభినందించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com



ఐశ్వర్యను అభినందిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ఐశ్వర్యకు అభినందనలు

ప్రజాశక్తి- రణస్థలం

స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి పిన్నింటి రజని, వైసిపి నాయకులు పిన్నింటి సాయికుమార్ మండల కేంద్రంలో గల ఐరిస్ సాకల్య పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న లోచర్లపాలెం గ్రామానికి చెందిన సింక ఐశ్వర్య నవోదయలో సీటు సాధించినందుకు ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవోదయలో జిల్లాలో ఒక్క సీటును ఐశ్వర్య కైవసం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. పోటీ రంగంలో మంచి ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి టొంపల సీతారాం, ఎంపిడిఒ ఎం.ఈశ్వరరావు, ఎంఇఒ త్రినాథరావు, ప్రకాశరావు, మండలపరిషత్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహానుభావుల పుట్టినిల్లు సిక్కోలు

ప్రజాశక్తి- కవిటి



మొక్కను నాటుతున్న విప్ అశోక్

మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ అన్నారు. జిల్లా వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని వింధ్యగిరిలో విప్ మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులకు పుట్టినిల్లు అయిన జిల్లా వజ్రోత్సవ వేడుకలు నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. మహనీయుల అడుగుజాడల్లో నడిచి వారి కష్టానికి రూపం ఇవ్వాల్సిన అవసరం అందరిపై ఉందని అన్నారు. ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మండలంలోని వింధ్యగిరి చండీమాత, గంగమ్మ తల్లి, చక్ర పెరుమాళ్ స్వామి ఆలయం, ఉద్దానం కొబ్బరి వేడుకల్లో ప్రత్యేక స్థానం సంపాదించినట్టు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్‌తో డబ్బు ఆదా

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు



వెంకటరమణ, ఎఇ

ఇంటిపై సోలార్ పలకలు అమర్చుకోవడం ద్వారా రాయితీ పొంది విద్యుత్ బిల్లును ఆదా చేసుకోవాలని విద్యుత్ శాఖ ఎఇ జి.వెంకటరమణ అన్నారు. తన కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం ద్వారా గృహ వినియోగదారులకు ఇది ఓ అద్భుతమైన పథకమని అన్నారు. ఒక కిలోవాట్ యూనిట్ విద్యుత్ రూ.లక్ష వరకు ఖర్చు, కాగా కేంద్ర ప్రభుత్వం రూ.30 వేలు సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. రెండు కిలో వాట్లకు రూ.1.60లు ఖర్చుకాగా రూ.60వేలు సబ్సిడీ, 3 కిలోవాట్లకు రూ.2.10 లక్షలు ఖర్చు కాగా, రూ.78 వేలు సబ్సిడీ లబిస్తుందని వివరించారు. ఒక కిలోవాట్ సామర్థ్యం కలిగిన రూఫ్ సోలార్ ఏర్పాటుకు ఇంటిపై 10 చ.మీ, వంద చ.అ స్థలం అవసరమని సూచించారు. ఒక్క సారి పెట్టుబడితో వినియోగదారులు 20 ఏళ్ల పాటు ఇంటికి అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చునని అన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

ప్రమాద బాధితునికి ఆర్థికసాయం

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ఇటీవల రహదారి ప్రమాదంలో గాయపడిన బాధితునికి జనసేన నాయకులు ఆర్థికసాయం అందించారు. ఉద్దానం గోపినాథపురంలోని బాధితుడు దున్న హేమరావు ఇంటికి శుక్రవారం వెళ్లి రూ.ఏడు వేలు ఆర్థికసాయం చేశారు. గల్ఫ్‌లో వలస కూలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునే వ్యక్తి ప్రమాదానికి గురికావడంతో కుటుంబం వీధిన పడింది. వారి ఆర్థిక పరిస్థితులు సక్రమంగా లేని కారణంగా కొమరల్తాడ జనసేన నాయకులు స్పందించి ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చింత దానేష్, చింత మోహన్, మండల ఈశ్వర్, మండల లక్ష్మణ్, అఖిల్, తామాడ లక్ష్మణరావు, బొడ్డు బాబూరావు పాల్గొన్నారు.

తమ్ముళ్లకు ఇళ్ల పట్టాల ఉపాధి

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి పంచాయతీ పరిధిలోని పలు వీధుల్లో నివసిస్తున్న పట్టణ పేదలకు ఉచితంగా ఇళ్ల పట్టాలు పంపిణీకి రంగం సిద్ధమైంది. పట్టణంలోని పేదలకు, ఇళ్ల స్థలాలు లేనివారికి ప్రభుత్వం ఉచితంగా స్థలాలు అందజేసే ప్రక్రియ మళ్లీ టెక్కలిలో ప్రారంభమైంది. ఈ మేరకు పట్టణంలోని ఆదిఆంధ్రావీధి, చేరీవీధుల్లో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు సుముఖంగా ప్రభుత్వం ఉంది. ఉచితంగా ఇళ్ల పట్టాలు అందజేయనున్న నేపథ్యంలో అర్హులైన లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని టెక్కలి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు చేసిన ప్రకటన మేరకు వీధుల్లో సందడి మొదలైంది. అయితే కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఉపాధి దొరికినట్లయ్యింది. ఏదేమైనా పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ అనే కార్యక్రమం కూటమి ప్రభుత్వ సినిమా ఎలా ఉంటుందో వేచి చూడాలి.

సోలార్ విద్యుత్‌పై గ్రామసభ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

సోలార్ విద్యుత్ ప్రజలకు అవగాహన కల్పించాలని, అలాగే ప్రతి ప్రభుత్వ కార్యాలయ వద్దా సోలార్ విద్యుత్తు వినియోగించాలని సర్పంచ్ గుండేలి సుజాత అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ పశు సంవర్ధకశాఖ సహాయంతో కుక్కలకు సంతాన ఉత్పత్తిని లేకుండా నివారించినందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పారిశుధ్యంపై మెరుగైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇఒ ఎ.వి.శ్రీనివాసరావు, ఎంపిటిసి కూన పార్వతి, పీత హేమలత, ఉప సర్పంచ్ గండి విశ్వశాంతి, వార్డు మెంబర్లు సువ్వారి రాజేశ్వరరావు, దాడి ధర్మారావు, కంచరాన సావిత్రి, పీత రమణ, పి.రవి పాల్గొన్నారు.



టెక్కలి రూరల్ : మాట్లాడుతున్న సర్పంచ్ సుజాత

శ్రీకాకుళం రూరల్: నిర్ణయ్ అప్లికేషన్ ద్వారా ప్రత్యేక గ్రామసభలను నిర్వహించి పునరుత్పాదక ఇంధన పథకాలను స్వీకరించడాన్ని ప్రోత్సహించేలా చూడాలని సర్పంచ్ అరవల రామ్ ప్రతాప్ అన్నారు. మండలంలోని నైరా పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామసభకు ముందు ఇంటింటికి చేరుకుని ప్రచారం, అవగాహన శిబిరాలు, ప్రదర్శనల ద్వారా సంఘాలను సమీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ సమన్వయంతో పంచాయతీ కార్యాలయాల్లో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజల నుంచి రూఫ్‌ఫ్ సోలార్, సోలార్ పంప్ పథకాలకు ఆన్‌లైన్ చేయడానికి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. సౌర వ్యవస్థల కోసం 6 శాతం వడ్డీ రుణాలను పొందేందుకు స్థానిక బ్యాంకులతో సమన్వయం ఏర్పరిచామన్నారు. పరిమిత ఎల్‌పిజి యాక్సెస్ ఉన్న ప్రాంతాల్లో బయోగ్యాస్ లబ్ధిదారులను గుర్తించి, శుభ్రమైన వంట ప్రత్యామ్నాయాలను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్లు, ఆరవల రవీంద్రబాబు, కర్రి కృష్ణమోహన్, సచివాలయ సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం ఖూనీ

ప్రజాశక్తి- రణస్థలం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కిరణ్ కుమార్

పులివెందుల, ఒంటిమిట్ట జెడ్‌పిటిసి ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ మండిపడ్డారు. శుక్రవారం వైసిపి క్యాంపు కార్యాలయ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తన గూండాలతో ఎన్నికలను ఏక పక్షంగా రిగ్గింగ్ చేసుకుందని ఆరోపించారు. ప్రజాబలం లేకున్నా తన అధికారం, అండతో పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం సాగించిన దౌర్జన్యం, దుర్మార్గాన్ని ప్రజలంతా గమనించారని, తప్పకుండా వారికి బుద్ధి చెప్పి తీరుతారన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలకు చంద్రబాబు, వారి నాయకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడవడంలో ప్రజాస్వామ్యాన్ని చెరబట్టడంలోనూ తాను బ్రాండ్ అంబాసిడర్‌గా చంద్రబాబు మరోమారు నిరూపించారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి, జెడ్‌పిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రాష్ట్ర అనుబంధ విభాగాల నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సైకిల్‌ను బహుకరిస్తున్న ఉదయ్ కుమార్ తదితరులు

విద్యార్థికి సైకిల్ అందజేత

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని నిమ్మ తొర్లువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గడచిన 10వ తరగతి పరీక్షల్లో పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని సోమరాజు రాజ్యలక్ష్మికి సైకిల్ బహుకరించారు. స్వర్గీయ వండాన తవిటి నాయుడు జ్ఞాపకార్థం వారి కుమారులు మాజీ వైస్ ఎంపిపి వండాన ఉదయ్ కుమార్, వండాన శ్రీరామచంద్రరావులు ఈ సైకిల్‌ను బహుకరించారు. 2000–2001 పదో తరగతి విద్యార్థులు పాఠశాలకు బీరువా బహు కరించారు. అలాగే గ్రామస్తులు పాండురంగ, శ్రీరాములు, సావిత్రమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2 వేలు చొప్పున నగదు బహుమతిని అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం తులసీభాయ్, నీటి సంఘం అధ్యక్షులు పొట్నూరు కొండయ్య, నక్క అప్పారావు, మహేష్, రాంప్రసాద్, వెంకటరావు, ఎస్ఎంసి చైర్మన్ పనస సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి స్పందన

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి కళింగ కోమట్ల, వర్తక వ్యాపార సంఘం ఆధ్వర్యాన శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. స్థానిక కళింగ వైశ్య సంఘ భవనంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని సంఘ అధ్యక్షులు లాడి శ్రీనివాసరావు ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యాపార సంఘ ప్రతినిధులు సుమారు 140 మంది శిబిరంలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. జట్టు కళాశాల సంఘంలోని కళాసీలకు సుమారు 200 మందికి దుస్తులు అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి బెలు సొంటి నాగేశ్వరరావు, సంఘ సభ్యులు జామి రమణయ్య, సుంటి నరసింహమూర్తి, తంగుడు విష్ణు, మోనింగే గోవిందరాజు, డోకి రాజేష్, నారాయణరావు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ పత్రాల పంపిణీ

పలాస : పలాస జర్నలిస్టు అసోసియేషన్ సంఘం ఆధ్వర్యాన స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రూ.పది లక్షల ఇన్యూరెన్స్ పత్రలను జర్నలిస్టులకు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు చెరుకుపల్లి నేతాజీ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఎప్పుడు ఏ ప్రమాదం సంభవించినా అండగా నిలిచేందుకు ఇన్సూరెన్స్ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చెరుకువల్లి నేతాజి, ఎన్.జయంత్, డి.జగన్ రాజేంద్రప్రసాద్ గురో, సుబాష్ చంద్రబోస్, ఎస్.రమేష్, రత్నాల రమేష్, కొంచాడ రవిశంకర్ పాల్గొన్నారు.

బోధనేతర పనులు ఆపకుంటే ఉద్యమిస్తాం

ప్రజాశక్తి- ఆమదాలవలస

ఉపాధ్యాయులు పాఠాలు బోధించకుండా తరగతికి దూరం చేయడమే ప్రభుత్వ విధానంలా కనిపిస్తుందని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఎస్.వి.రమణమూర్తి ప్రభుత్వాన్ని విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని ఎంఇఒ కార్యాలయంలో ప్రాంతీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూల్యాంకనం కోసం కొత్తగా ప్రవేశపెట్టిన అసెస్మెంట్ బుక్‌లను ప్రస్తావిస్తూ ఇదెక్కడ మూల్యాంకన విధానమని ఒక్కో ఉపాధ్యాయుడు మౌఖిక పరీక్షల విద్యార్థుల ప్రతిస్పందనలను వందలాది పేజీలు రాయవలసి ఉంటుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ, సీనియర్ నాయకులు పి.ప్రభాకరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణ, హనుమంతు సత్యం, ఎం.రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న మెరైన్ సిఐ రమేష్‌కుమార్

మత్స్యకార ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి- సోంపేట

ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఎంపికలో ఉద్యోగాలు పొందిన పరిసర ప్రాంత గ్రామాలకు చెందిన 8 మంది మత్స్యకారులు ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బారువా మెరైన్ పోలీస్ స్టేషన్‌లో మెరైన్ సిఐ రమేష్ కుమార్ ఉద్యోగాలకు ఎంపికైన యువకుతకు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తీర ప్రాంతంలో మత్స్యకార యువత ఎంతగానో శ్రమించి పోలీస్ శాఖలో ఎంపికైనందుకు అభినందనీయమన్నారు. మీ విజయం తీర ప్రాంత యువతకు స్ఫూర్తిదాయకం కావాలన్నారు. పోలీస్‌శాఖ గురించి కొంత విపులంగా వివరిస్తూ పోలీస్ శాఖలో చేరినందుకు మంచి క్రమశిక్షణతో, నిబద్ధతతో పనిచేయాలని సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎన్.శ్రీనివాస్, ఎఎస్ఐలు మాధవరావు, కోదండరావు పాల్గొన్నారు.

కెజిబివి విద్యార్థినులకు సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి- సోంపేట

మండలంలోని రాజాంకు చెందిన డొక్కరి సూర్య అనాథలైన 35 మంది విద్యార్థినులకు పలు వస్తువులను ఉచితంగా పంపిణీ చేశారు. నిరుపేద అయిన వారికి తోడ్పాటు అందించాలని ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యా, కనీస అవసరాలు తీర్చుకోవడానికి సరిపడే వస్తువులు ఫ్లాంక్లు, వాటర్ బాటిళ్లు, సబ్బు డొక్కులు, పెన్లు, చేతి రుమాలు వివిధ రకాలైన విలువైన వస్తువులు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రూ.15 వేలు విలువైన బహుమతులు అందజేశారు. హాస్టల్ రూమ్స్‌లో 10 గోడ గడియారాలు అందజేశారు. సూర్యను జెడ్‌పిటిసి మాజీ సభ్యులు చంద్రమోహన్ అభినందించారు. కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపల్ కాంతమ్మ, ఉపాధ్యాయ సిబ్బంది, పెద్దలు గణపతి, దున్న కృష్ణారావు పాల్గొన్నారు.



వస్తువులతో విద్యార్థినులు



ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానిస్తున్న సభ్యులు

పలువురికి సన్మానం

ప్రజాశక్తి- సోంపేట

దేశ సేవకు మించిన సేవ లేదని, సైనికులుగా దేశానికి అందించిన సేవలు వెలకట్టలేనివని వక్తలు పేర్కొన్నారు. మండలంలో బారువాకొత్తూరు ప్రాథమికోన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా 11 మంది మాజీ సైనికొద్యోగులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు పి.వైకుంఠరావు, ప్రెసిడెంట్ అమర లోకనాథం, ఎంపిటిసి మాజీ సభ్యులు వాసుపల్లి అశోక్, డి.భీమారావు, పి.పోలయ్య పాల్గొన్నారు.

నరసన్నపేట : స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈశ్వర్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యాన సాంఘిక సంక్షేమశాఖ వసతి గృహ విద్యార్థులు వంద మందికి ఉచితంగా గొడుగులు అందజేశారు. అలాగే సామాజిక మార్పునకు కృషి చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సన్మానించారు. కార్యక్రమంలో మార్పు విజయ్ కుమార్, ఉప సర్పంచ్ కృష్ణబాబు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి- నరసన్నపేట

స్థానిక జ్ఞానజ్యోతి స్కూల్లో శుక్రవారం ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. శ్రీకృష్ణ, గోపికల రూపంలో ర్యాలీ నిర్వహించారు. కార్యోక్రమంలో స్కూల్ మేనేజ్‌మెంట్ వెలమల భాస్కరరావు, బోర రామారావు, తర్ర సత్యనారాయణ, పోగోటి లక్ష్మి పాల్లొన్నారు.

పలాస : మదర్ థెరిసా పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. చిన్నారులు గోపిక, కృష్ణ వేస్తాదారులతో అలరించారు. నృత్యాలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వజ్జ గంగా భవాని, ఇన్‌ఛార్జి ఆర్.ప్రసాదరావు, జోగారావు కూర్మారావు, శశిరేఖ, దీప, స్రవంతి, బేబీ, సావిత్రి, జీవరత్నం, కల్పన పాల్గొన్నారు.



వేషధారణలతో చిన్నారులు

పొందూరు : స్థానిక భాష్యం స్కూల్‌లో ముందుస్తు కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం ప్రిన్సిపాల్ శేషుకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. కృష్ణుడు, గోపికల వేషధారణలతో చిన్నారులు ఎంతగానో ఆకట్టుకున్నారు. కృష్ణుడుతో ఉట్టికొట్టించడంతో పాటు, నృత్యాలతో చిన్నారులు అలరించారు. హెచ్‌ఎం నీలిమ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఉట్టి కొడుతున్న చిన్నారులు

గురువులపై భారం

కార్టూన్లతో ఆవేదన

ప్రజాశక్తి- టెక్కలి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నిర్వహించే పరీక్షలకు సంబంధించిన మూల్యాంకన పుస్తకాలు ఇవ్వడంపై ఉపాధ్యాయులు సంఘాలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే విద్యాశాఖ అమలు చేస్తున్న బోధనేతర పనులతో ఉపాధ్యాయులు సతమత మవుతున్నారు. ఈ తరుణంలో కొత్తగా మూల్యాంకన పుస్తకాలను కూటమి ప్రభుత్వం తెరపైకి తీసుకొచ్చింది. గతంలో పరీక్షలను విద్యార్థులు కాగితాలపై జవాబులు రాస్తే ఉపాధ్యాయులు ఇంటికి తీసుకెళ్లి మూల్యాంకనం చేసేవారు. ఇప్పుడు పుస్తకాలు ఏర్పాటు చేయడంపై మూల్యాంకనానికి ఇబ్బందిగా మారుతుంది. విద్యా సంవత్సరంలో ఏటా విద్యార్థుల అభ్యసన మదింపు కోసం ఫార్మేటివ్, అసెస్‌మెంట్ పరీక్షలను సమ్మేటివ్ నిర్వహిస్తారు. ఈ ఏడాది నుంచి పార్మేటివ్ సమ్మేటివ్ పరీక్షల జవాబులు రాసేందుకు పుస్తకాలను ఏర్పాటు చేశారు. ఈ నరెల 14తో పరీక్షలు ముగిశాయి. విద్యార్థులు రాసిన జవాబుపత్రాలు మూల్యాంకనకు ఉపాధ్యాయులు తలలు పట్టుకుంటున్నారు. పాఠశాలల్లో మూల్యాంకనం చేసేందుకు సమయం చాలకపోవడం, ఇంటికి తీసుకువెళ్లేందుకు పుస్తకాలు మోయడం భారం కావడంతో ఉపాధ్యాయులకు దిక్కుతోచని పరిస్థితి ఎదురవుతుంది.



కార్టూన్ల ద్వారా ఆవేదన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

పాత్రునివలసలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్

ప్రజాశక్తి - శ్రీకాకుళం రూరల్

ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సు భవన నిర్మాణాన్ని సత్వరమే పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. పాత్రునివలసలోని టిడ్కో కాలనీ వద్ద రూ.ఆరు కోట్ల అంచనా వ్యయంతో 60 సెంట్ల భూమిలో నిర్మించనున్న ఎపిఐఐసి ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఇందులో 9 హాల్స్ ఉంటాయని ఎపిఐఐసి జోనల్ మేనేజర్ ఎం.మురళీ మోహన్ మంత్రికి వివరించారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్, ఎమ్మెల్యే గొండు శంకర్, ఆర్‌డిఒ కె.సాయి ప్రత్యూష, పరిశ్రమల శాఖ ఎడి రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ఉత్తమ ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా విఠల్

సోంపేట : జిల్లా ఉత్తమ ఎక్సైజ్ కానిస్టేబుల్‌గా లక్కవరానికి చెందిన బి.విఠల్ ఎంపికయ్యాడు. 79 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం విజయవాడలో రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ నితీష్ కుమార్, రాహుల్ దేవ్ శర్మ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నాడు. జిల్లా ఉత్తమ కానిస్టేబుల్‌గా అవార్డు అందుకున్న భావన విఠల్‌ను లక్కవరం గ్రామస్తులు, స్థానిక పెద్దలు అభినందనలు తెలియజేశారు.



అవార్డు అందుకుంటున్న విఠల్



రక్తదానం చేసిన యువత

రక్తదానానికి ముందుకు రావాలి

ప్రజాశక్తి- బూర్జ

రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని పాలకొండ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ చిరంజీవి అన్నారు. మండలంలోని డొంకలపర్త సచివాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా యువత ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామంలో 34 మంది రక్తదానం చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శివ ప్రసాద్, పాలకొండ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు సత్యం నాయుడు, రమేష్, రెడ్‌క్రాస్ కౌన్సిలర్లు శ్రీహరి నాయుడు, గోవిందరావు, ప్రసాదరావు సుబ్రహ్మణ్యం, మాధురి, యువత పాల్గొన్నారు.

మొక్కలు నాటిన మెగాస్టార్ అభిమానులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

ప్రముఖ సినినటుడు మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో భాగాంగా శుక్రవారం మెగాస్టార్ అభిమానులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. నగరంలోని ఎన్‌టిఆర్ మున్సిపల్ మైదానం రోడ్డులో మొక్కలు నాటారు. కార్యక్రమంలో అఖిలభారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు గొర్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి కిరణ్ రెడ్డి, గజ్జల తేజ, విజయ్, పెయ్యల చంటి, గొర్ల చంటి తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగులను సన్మానిస్తున్న సర్పంచ్ తదితరులు

బదిలీ ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి- పొందూరు

మండలంలోని అచ్చిపోలవలస సచివాలయంలో పనిచేసి ఇటీవల ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు శుక్రవారం సర్పంచ్ పైడి సన్యాసిరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బదిలీ ఉద్యోగులు కూన సాయికుమార్, పైడి ఝాన్సీరాణి, పొన్నాడ అనూరాధ, భాగ్యశ్రీ, అశారత్నం, రమణమ్మ, భారతిలను దుశ్శాలువ, జ్ఞాపికలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రజలు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థికసాయం

కొత్తూరు : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ విన్యాసాలు చూపరులకు వినుల విందు చేశాయి. జాతీయ పతాక ఆవిష్కరణను పాఠశాల నిర్వహణ కమిటీ చైర్మన్ కె.కళావతి జెండాను ఎగరవేశారు. అనంతరం గతేడాది అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు డాక్టర్ ఎన్ని గోవిందరావు రూ.12 వేలు, అరుణ రూ.5 వేలు, టిడిపి మండల అధ్యక్షులు అగతముడి మాధవరావు రూ. 5 వేలు, ప్రధానో పాధ్యాయులు ఎ.గోవిందరావు రూ.7,500 తోట గోపాలరావు రూ.1016లు విద్యార్థులకు అందజేశారు.

యువసేవ సంఘం ఆర్థికసాయం

రణస్థలం రూరల్: మండలంలోని బంటుపల్లికి చెందిన ఎండ రాము అనారోగ్యంతో బాధపతున్నాడు. తండ్రి చిన్నయ్య మరణించడంతో రాము కుటుంబం ఒక్కసారిగా ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇబ్బందులు తెలుసుకున్న కోష్ట పంచాయతీ పల్లెపేటకు చెందిన శ్రీరామ యువసేవా సంఘం సభ్యులు సంఘం తరపున రూ.11 వేలు వారి కుటుంబానికి శుక్రవారం సంఘం అధ్యక్షులు పల్లె పాపరాజు, ఉపాధ్యక్షులు పిషిని శ్రీను, కోశాధికారి పల్లె రమేష్ అందించారు.



ఆర్థికసాయం అందజేస్తున్న సంఘ సభ్యులు

అభివృద్ధిపథంలో మండలం

ప్రజాశక్తి- మెళియాపుట్టి

అభివృద్ధి పథంలో మండల అభివృద్ధి చెందుతుందని పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు అన్నారు. స్థానిక ఐకెపి ప్రాంగణంలో పచ్చదనంలో భాగంగా శుక్రవారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ఆవిర్భావం తరువాత అభివృద్ధి సాంస్కృతిక, కలల రంగంలో ఎన్నో మైలురాళ్లు సాధించామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నరసింహ ప్రసాద్ పండా, ఎంఇఒ ఎస్.దేవేంద్రరావు, ఎపిఎం రవి, టిడిపి మండల అధ్యక్షులు నంబాల వెంకటరావు, తెలుగు యువత మండల అధ్యక్షులు బసవ పరమేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ తాడేల రామరాజు పాల్గొన్నారు.



మొక్కను నాటుతున్న మోహనరావు